# అక్షరజ్వాల

- అమూల్య

# అక్షరజ్వాల

**అమూల్య**

© అమూల్య

ప్రతులు : 1000

తొలి ముద్రణ : 11-01-16

పుస్తకాలు లభించు స్థలం :

అమూల్య

writeramulya@gmail.com

వెల : రూ॥ 100/-

డిజైన్డ్ & ప్రింటెడ్ :

శ్రీవాణి ప్రింట్ & ప్యాక్

హైదరాబాద్ - 18

Ph:040-23815691

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | నా అక్షరం | 1 |
| 2. | నా చెలియ అందాలు! | 2 |
| 3. | పడితేనే కదా తెలిసేది?! | 4 |
| 4. | మగువా నీ శక్తిని చాటి చూపు!! | 6 |
| 5. | నాకన్నీ నేనే! | 8 |
| 6. | ఎటు పోతావో పో పో... ఎందాక పోతావో పో!! | 10 |
| 7. | మనసంటే మాయేగా!! | 12 |
| 8. | స్వర 'అక్షరాభిషేకం' | 15 |
| 9. | అమ్మ ప్రేమ కమ్మదనం | 17 |
| 10. | అమ్మో నన్ను నాకు వదిలేయమ్మో!! | 19 |
| 11. | ఇది నీ రాక మహత్యమే | 21 |
| 12. | కన్నవాళ్ళా లేక... కసాయివారా?! | 23 |
| 13. | నమ్మకీ లోకాన్ని...!! | 25 |
| 14. | నాకిదే ఇష్టం... | 27 |
| 15. | నేను బ్రతికేస్తున్నా?! | 29 |
| 16. | నా ప్రియమైన నీకు! | 31 |
| 17. | బాలు గారు... | 33 |
| 18. | విప్లవం | 36 |
| 19. | మంచి మనసు అందించే ముచ్చటైన పలకరింపు... | 38 |
| 20. | అన్నీ ప్రశ్నలే?! | 40 |
| 21. | ఏమో... అవునేమో!!! | 42 |
| 22. | ఆడజన్మకు మరోజన్మ... | 44 |
| 23. | గుర్రం పరుగు పందెంలోనే గెలుస్తుంది,<br>చేప ఈత పోటీలోనే నెగ్గుతుంది! | 46 |
| 24. | చీకటమ్మ గుండెలో దాగున్న చిట్టాలు! | 48 |
| 25. | పట్టించుకోకు ఈ పాడు లోకాన్ని... | 50 |
| 26. | నేనే... నేనే | 52 |
| 27. | ప్రేమంటే! | 54 |

| | | |
|---|---|---|
| **28.** | మనసా... మన్నించమ్మా! | **56** |
| **29.** | హృదయానికి రంగులెందుకో! | **57** |
| **30.** | కర్మ భూమి కన్నీళ్ళు | **59** |
| **31.** | కులం - మతం | **62** |
| **32.** | జాలి నిప్పులు | **64** |
| **33.** | డబ్బు - జబ్బు | **66** |
| **34.** | పందులు కాదు సిగ్గులేని మందలు ! | **68** |
| **35.** | 'భక్తి' అంటావు... మరి 'భయం' ఎందుకు !! | **71** |
| **36.** | సమాజంలో 'స్త్రీ' ! | **74** |
| **37.** | ఓరోరి మంచి మనిషి ...! | **76** |
| **38.** | మరణం కూడా వరంలానే తోచునేమో !! | **78** |
| **39.** | రంగులు మాత్రమే వేసుకుంది!! | **80** |
| **40.** | స్నేహం | **82** |
| **41.** | ఎవరాపగలరు నిన్ను ?! | **84** |
| **42.** | ఏది... ఏది ?! | **86** |
| **43.** | తప్పు ఎవరిదో... కాని తప్పదు నీకు !! | **88** |
| **44.** | నా అందాల రాక్షసి... | **90** |
| **45.** | నా అక్షర జ్వాలలు | **92** |
| **46.** | నాకే ఎందుకు? | **93** |
| **47.** | భయం.. భయం !!! | **95** |
| **48.** | మగువ - మనసు | **97** |
| **49.** | మారదు మారదు...!!! | **99** |
| **50.** | ఈ సంసారాలను ఏమనాలో!! ఏ పేరు పెట్టాలో?? | **101** |
| **51.** | సలాం జవాన్ !! | **103** |
| **52.** | హృదయ వేదన..!!! | **105** |
| **53.** | అక్షర బాణాలు | **106** |

## నా చెలియ అందాలు!

నవ్వు విరజాజి అననా
పలుకు రవళి మాధుర్యం అననా
చూపు తొలి సంధ్యా కిరణం అననా
నడక మయూర నాట్యం అననా
ఏమని వర్ణించను ఆ అందాన్ని ..!!
బాపు బొమ్మకే భంగిమ నేర్పుతుంది...

రవివర్మ కుంచెకే చిక్కని నయగారం...
సిరివెన్నెల వాణికే అందని అందం...
రాజా బాణీకే చిక్కని కోనంగి కొంటెతనం...
కవుల వర్ణనకే అందని వర్ణం...
సత్యభామకు మించిన వగరు తన సొంతం...
అక్షరానికే అందాన్నిచ్చే సోయగం...
కన్నులు దాచుకోలేని పదహారణాల తెలుగుతనం...
చూసే ప్రతికన్నును చెదరగొట్టే వొంపుల వయ్యారం...
సోయగానికే కన్ను చెదిరే ముచ్చటైన మందారం...
సొగసునే వుడికించే అందమే తన దాసోహం...
చూసే ప్రతి చూపును చిత్తు చేస్తూ చిత్రహింసలు పెట్టేసే అందాల భాండాగారం...

అబ్బో అబ్బబ్బో..
జాబిల్లే తనను చూసి కుళ్ళుకు చావదా
తారలే నింగిని విడిచి తన నడుము చుట్టూ తిరిగి నాట్యమాడవా

## ఎటు పోతావో పో.. పో... ఎందాక పోతావో పో!!

లోకమంతా శూన్యం నిండిపోతుంటే
రెక్కలు కట్టుకు విహంగం పట్టుకు
ఎటు పోతున్నావో పో పో...

నువ్వు నడిచిన నేలంతా రక్త కన్నీరుతో
తడిసిపోతుంటే, సంద్రం దాటి సంతోషం
కోసం ఎటు పరుగెడుతున్నావో పో పో...

కుళ్ళిన మనసులతో వీధంతా
కంపుకొడుతుంటే, పై పై మెరుగుల
పరిమళపు సువాసనలవైపు మక్కువచూపుతూ
గట్టులు దాటుతూ ఎటు ఎగిరిపోతున్నావో పో పో...

మరుగున పడి మూలుగుతూ
ముక్కుతున్న మానవత్వం కాటికెళ్లేట్టువుంటే
అందలం కోసం, అందని చంద్రుని కోసం
ఎటు ఉరకలు పెడుతున్నా వో పో పో...

పురిటి వేదనకు మించిన మనోవేదనతో
నిన్ను మోసే తల్లి కుమిలి పోతుంటే
గద్దె కోసం సొమ్ము కోసం ఎటు
జెండా పాతుకు పోతున్నావో పో పో.....
గుండెలు లావాలా మసిలిపోతుంటే

# అమ్మో నన్ను నాకు వదిలేయమ్మో!!

రేయినే నీ ఊహల వెలుగులతో నింపేసావు...
పట్టపగలే పగ్గాలే లేకుండా పరిగెత్తించావు...
మనసే నీకు అంకితం అనేట్టుగా మార్చేసావు...
అందదని తెలిసినా నువ్వు కోరితే జాబిల్లే తెచ్చిస్తా అనేట్టు
ఆదమరిపించావు
గుండ్రంగా వుందా భూమి అని మళ్ళీ తెలుసుకునేల చేసావు...
గుడి చుట్టే తిరగని నన్ను నీ చుట్టే ప్రదక్షిణాలు చేయించావు...

మెరుపులు దాచావా నీ నవ్వులో
మంత్రాలే చదివావా ఆ కళ్ళతో
చీరే ఉక్కిరి బిక్కిరి అయిందా నీ తాకిడిలో
ఊపిరి వదిలే గాలుల్లో మత్తునే నింపావా వోయమ్మో!!
నా కంటికేనా ఈ నరక యాతన లేక నిన్ను చూసే
ప్రతి చూపుకి ఇదే యాతన... ఏమో!
బ్రహ్మనే తిట్టుకునేలా చేసావు పిడికిడంతా గుండె ఇచ్చాడని... నిన్ను
ప్రేమించడానికి ఎన్ని కావాలో
మరీ ఇంత చిట్టిదా నా మనసు అనేట్టు చేసావు, నిన్ను నింపేసుకోడానికి
సరిపోదేమో మరి
కొంగు దోపుకొని సన్నజాజి కోయడానికి వచ్చేవేమో, తీగ కూడా నీ
నడుమును చూసి కుమిలిపోద్దోయమ్మో...

జాబిల్లికే కాస్తంత కుళ్ళు...
దరహాసానికి రవ్వంత అసూయ...

## కన్నవాళ్ళా లేక ... కసాయివారా ?!

కన్న ప్రేమ కాటికంపారా...!!
పాశం పేరుతో ప్రాణాలనే తోడేస్తున్నారా??
పెళ్లి చేసేసాం అనేసి ఇక చేతులు దులుపేసుకున్నారా
కంటికి రెప్పలా కాచుకొన్న కూతురుని కసాయి వాడి చేతిలో చావమని
వదిలేస్తారా!!

పనిలేని పనికిమాలిన పరులకోసం కన్నీళ్ళు పెడుతున్న కన్నబిడ్డను
కష్టాల్లో చెయ్యోదిలేస్తారా??
మొగుడుని వదిలేసిన కూతురు ఇంట్లో వుంటే ఏమంటుందో ఈ ముష్టి
సమాజం అని
గుండెల్లో పెట్టుకు పెంచిన కూతురిని ...
ఎవడో 'మొగుడు' అనే వంకతో గుండెల మీద తుంతన్నా, మృగమై
వేధిస్తున్న ముడుచుకు కూర్చుంటారా !!
ముండమోపిల వచ్చినా...
శవమై పాడె పై తిరిగొచ్చినా పర్లేదంటూ...
మనసు చంపుకొని మురిక్కాలువలోనే బ్రతికేయమంటారా! ?

ప్రేమగా గోరు ముద్దలు తినిపించిన చేత్తోనే
గుండెల్లో గోడును చెప్పనీక నోరు నొక్కేస్తారా...
ప్రాణాలు ఇచ్చిన మీరే...
కన్నప్రేమ వంకతో దిక్కుమాలిన పరువు ప్రతిష్టల పేర్లు చెప్పి
కట్టెల్లో కాలే దాక ఓ ప్రాణం వున్న కట్టెలా బ్రతుకు అని
పిచ్చి సలహాతో మనసును విరిచేస్తారా...

## నా ప్రియమైన నీకు !

నీకెలా తెలిపేది నాకు 'నువ్వేంత' అని
నామనసును ఎలా ఒప్పించేది నేను నీకు 'ఏమి కానని'
నువ్వు ప్రేమగా పిలిచే ఆ పిలుపు కోసం నేను ఎంతగానో
తపించిపోతానని.
ఒక్క క్షణం నీ కంటి పాపలో నిండి పోవడం కోసం నేను
ఎన్నో వేల నిముషాలనుండి నిరీక్షిస్తున్నాని
కాస్తన్నా నా మనసుకు నామీద కనికరం లేదని...
పదే పదే నీకై తపిస్తూ నన్ను చంపేస్తుందని
నిన్ను చేరే క్షణం కోసం నా ఊపిరి వురితాడై బిగుస్తూ
గుండెను ప్రేమ జ్వాలతో దహించేస్తుందని.
చెప్పినా అర్థం చేసుకోగలవా
నీకోసం నాతో నేను చేస్తున్న ఈ ప్రణయ యుద్ధాన్ని...

నీ నిర్లిప్తత నన్ను కన్నీటి కారాగారంలో బంధించేస్తుందని
ఒక్క జన్మలోనే నీకోసం నేను వెయ్యి సార్లు మరల జన్మిస్తున్నానని
నిన్ను ఇంతగా ఆరాధిస్తున్నా అది నీకు చెప్పలేక నా గుండెల్లోనే దాస్తు
నన్ను నేనే హింసిస్తున్నానని...
చంద్రుని కోసం వేచి చూసే ఆకాశంలా నీకోసం నేను కాలాన్నే మరిచి
ఆరాటంగా ఎదురు చూస్తున్నానని.
నా గుండె చప్పుడే నీకు మౌన రాయభారం పంపేస్తుందని.
నీ మనసు వాకిట నా ఊపిరిని హారతిగా వెలిగించి
నీ అలికిడికై వేచి ఉన్నానని

## పట్టించుకోకు ఈ పాడు లోకాన్ని...

నువ్వు పడితే వెక్కిరిస్తుంది
ఎదిగితే ఇంతేనా నువ్వు సాధించగలిగింది
అంటూ ఎగతాలి చేస్తుంది
నువ్వు నవ్వితే కుళ్ళి పోతుంది,
ఏడిస్తే పరవశిస్తుంది
నువ్వు గెలిస్తే ఆ గెలుపుకు ఏవేవో లొసుగులు తగిలిస్తుంది,
వోడితే నీకు చేతనైంది ఇంతేనా అంటుంది
మొత్తానికి నీలో తప్పు వున్నా, లేకున్నా నీకు తప్పును
అంటగడుతుంది
ఎదగలేవా అంటూనే నీ ఎదుగుదలకు ఏడ్చి చస్తుంది
నిప్పులా నువ్వున్నా నీళ్ళు చల్లిమరీ పొగను పుట్టిస్తుంది

ఒక్కటి మాత్రం నిజం...
ఈ లోకాన్ని పట్టించుకొని లొంగావా
నిన్ను బొమ్మను చేసి మసి పూసి... నీ చేతనే నిన్ను వెలివేయిస్తుంది
ఆదమరిచి వున్నావా నీ ఊపిరినే నీకు మరణ మృదంగంగా మార్చేస్తుంది

పట్టించుకోకు కుట్రలతో నిండి వున్న ఈ లోకాన్ని
నువ్వు నిజం అని నమ్మిన దారినే నువ్వు ఎప్పుడు సాగిపో...

నిన్ను నిందించే ఏ నోరు నీ దారిలోని ముళ్ళను చూడలేదు
నిన్ను వెక్కిరించే ఏ వెక్కిరింత
నువ్వు చిందించే చెమట చుక్కను పట్టించుకోదు

## పందులు కాదు సిగ్గులేని మందలు !

ఎవడున్నాడు అడ్డు చెప్పడానికీ
ఏ చట్టం వుంది శిక్ష విదించడానికి
ఏమడ్డుక్కుంటుంది హద్దు విధించడానికి

చెలరేగే తనువు దాహాలతో
అడ్డేలేని అడ్డగోలు పనులతో
సిగ్గుమాలిన చీకటి వ్యవహారాలతో
వదిలేసిన సిగ్గు ఎగ్గులతో
హద్దేలేని దేహపు కాంక్షలతో
కళ్ళు మూసుకుపోయి
ఒళ్ళు మరిచిపోయి
చేసే పనికిమాలిన సన్నాసి వ్యామోహపు
నికృష్టపు మురికి మనుషులు...

ఎన్ని పసి హృదయాల కన్నీళ్ళకు పూనుకున్నారో
ఆ దాహం కోసం
వారి దిక్కు మాలిన బ్రతుకుకు తోడుగా
ఎంత మంది ప్రాణులను పుట్టించి
వారినీ పీడించి ఆ సన్నాసి బ్రతుకును
పులుముదామనుకుంటున్నారో

ఆ దేహ వ్యామోహం కోసం ఎన్ని
జీవాలకు పునాదులు వేసి

## రంగులు మాత్రమే వేసుకుంది !!

రంగులు అద్దేది ముఖానికి మాత్రమే
ఆ రంగుల వెనకా రంగంటని ఓ మనసు వుంది
నటన కేవలం ఓ వేషమే వారి జీవితం, జీవనం కూడా ఒకటుంది.
వేసిన రంగులు కేవలం చూసేవారి వీక్షణ కోసమే
అదీ ఒక ఉద్యోగమే అలసిన మనుషుల అలసటకు ఓ విడుపు కోసమే
చిందులు వేసి మెరుగులు అద్దినంత మాత్రాన రంగవల్లి కాదు...
నీ రంగుల మాటలు చిమ్మి మచ్చలు అంటించడానికి
ఎవరి దారి వారిది ప్రయాణంలో ఎన్నో అడ్డంకులు వేచి వుంటాయి
వేషం వేసినంత మాత్రాన వారి సొంత జీవితం కూడా వేషమనుకొని
తల దూర్చి చూడటం తింగరి తలకుమాసిన తనమే

ఎంత పైశాచిక వికృతం నిన్ను నవ్వించటానికి
తెరపై తారలా మారితే ఆ తళుకుపై బురద చల్లి
గాజు బొమ్మ కదా అని పగలకొట్టి వేడుక చెయ్యాలని ప్రయత్నించడం
తారలా మారినంత మాత్రాన వారిపై నీకు ఏదో హక్కు తగలడినట్టు
ఆ వెలుగులపై పనికిమాలిన నాటక పిచ్చి రాళ్ళు విసరేసి
వినోదం చూడాలనుకోవడం
వారికేమి పట్టలేదు ఆ దెబ్బలు తగిలించుకోడానికి,
పట్టక ఊరుకొని కదిలిపోడానికి !!

రంగులు అద్దుకునేవారు
వేషాలు వేసేవారు

1. మనిషి జీవితం పుట్టుకతో మొదలైతే,
అంతం మరణంతో ముగుస్తుంది...
నాకు తెలిసి మరణం అన్నది వుండటం మనిషి
చేసుకున్న 'ఓ అదృష్టం'...
అలాంటిది దానంతట అది నీదగ్గరకు వచ్చినప్పుడు చిరునవ్వుతో
ఆహ్వానించి తీసుకోవటం ఉత్తమం...
అలాకాక నువ్వు దాని వెనుక పరిగెత్తి అందుకోవాలనుకోవడం
నిజంగానే అది నీ వెర్రితనం...

2. లోకానికి జడిసి భర్త అరాచకత్వాన్ని భరిస్తూ తనను తానే మోసం చేసుకుంటున్న భార్య ఆత్మాభిమానం అమ్ముకుంటున్న వేశ్యే.

3. శత్రువులన్నానయం ఒకేసారి కక్ష తీర్చుకొని మనకు విముక్తిని ఇస్తారు కాని మన అనుకున్న వారు మాత్రం సూటిపోటి మాటలతో తూట్లు పొడుస్తూ ప్రతిక్షణం చచ్చేలా చేస్తారు

4. నాకు తెలియని విషయం నాకన్నా వయసులో
చిన్నవారైన సరే, చెప్తేవింటా ...
అదే నాకు తెలిసిన విషయం నా కన్నా పెద్దవారైన మొట్టి
మరీ చెప్తా వినేదాకా

5. పతివ్రతా అంటే మొగుడు మొట్టినా, తిట్టినా ఇంకో ఆడదాని కొంగును పట్టుకు వేలాడిన, పట్టీ పట్టనట్టు చూస్తూ వుండటమేగా !?

6. నువ్వంటే ఏమిటో నీకు పూర్తిగా తెలిశాక ఎన్ని కాకులు నీ గురించి వాగినా పట్టించుకోక నువ్వు నమ్మిన దారిన సాగిపోవడమే నువ్వు గుర్తుంచుకోవాల్సిన సూత్రం.

నా మాటకు సమాధానం నా గుండెచప్పుడే పలికింది...
ఎడారిలో ఆలపించే కోయిలమ్మలా ...
నటన మధ్య మండిపోతున్న గులాబిలా ...
నవ్వే ముళ్ళై గుచ్చుతుంటే...
గుండె కూడా మోయలేని భారమై తోచి...
రక్తపు కన్నీటితో నా పుస్తకంలో ఇలా అక్షరం రూపం దాల్చుకుంది.

42. నవ్వుల్లో ముత్యాలు ఏరుకోటం ఏంటి పిచ్చి కాకపోతే అనుకున్నా !! నీ నవ్వులజల్లులోని ముత్యాలు ఏరుకొని నా మనసును నింపుకొనేదాకా తెలియలేదు వాటి గొప్పతనం...

43. జీవితంలో ఇది బాగా గుర్తుంచుకో... ఏ మనిషిని అయిన ఎంతన్నా ప్రేమించు నువ్వు ప్రేమించ గలిగినంత ప్రేమించు... కాని నువ్వు ఎంత ప్రేమిస్తున్నావో మాత్రం చెప్పాలని ప్రయత్నించకు...
ఎందుకంటే అవతల మనిషి కూడా నిన్ను ప్రేమిస్తే అది నువ్వు చెప్పకున్న గ్రహిస్తారు... అదే లేకుంటే నువ్వు ఎంత చెప్పినా అర్ధం చేసుకోలేరు కనీసం మనస్ఫూర్తిగా ఆస్వాదించలేరు !

44. ఎవరైనా సరే ఆఖరికి నిన్ను కన్న తల్లి అయిన, నిన్ను కట్టుకున్న వ్యక్తి అయిన నువ్వు ప్రవేశించకూడని, ప్రవేశించలేని ఓ హద్దు వుంటుందని గుర్తుంచుకో.

45. ఏంటో అందరు బ్రతకడం కష్టం అంటారు !!
బ్రతకడం కంటే చావడం కష్టం...
చావడం కంటే చస్తూ బ్రతకడం మహా కష్టం !!

46. ఎంత భర్త అయిన... ఎంత భార్య అయిన మనసులు కలవని చోట జరిగే కాపురం వ్యభిచారం కన్నా హీనమైన సంబంధమే.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Aksharajwala**

* * *